# UNIT III

## Lesson 17


| నీకు పంచదార అక్కర్లేదు | YOU DON'T NEED SUGAR |
|---|---|
| సర్వర్ : ఏం కావాలండీ? | What do you want, sir? |
| మహాపాత్ర : నాకు మూడు మినపట్లు కావాలి. | I want three *minapattus*. |
| రతిరామ్ : మూడు మినపట్లా? | Three *minapattus!* |
| మహా. : అవును. ఈ హోటల్లో మినపట్టు చాలా చిన్నది. నాకు ఒకటీ రెండూ చాలవు. | Yes. The *minapattu* in this hotel is very small. One or two are not sufficient for me. |
| అంజయ్య : సరే! ఆయనకు మూడు మినపట్లు తీసుకురా! మాకు కాఫీ; పాపకు పాలు. | Alright. Bring three *minapattus* for him; coffee for us, and milk for the child. |

| | |
|---|---|
| రతిరామ్ : ఈ పాప మీ అమ్మాయా? | Is this child your daughter? |
| అంజయ్య : అవును. | Yes. |
| రతిరామ్ : పాపా! నీ పేరేమిటమ్మా? | What is your name, dear? |
| పాప : జ్యోతి. | Jyothi. |
| రతిరామ్ : మంచి పేరు. | A nice name. |
| అంజయ్య : రతిరామ్‌గారూ! మీది హర్యానా కదూ! మీ ఊరినించి ఇక్కడికి ఎన్ని రోజుల ప్రయాణం? | Mr. Ratiram! You are from Haryana. Aren't you? How many days' journey is it from your place to this place? |
| రతిరామ్ : రెండు రాత్రిళ్ళు మూడు పగళ్ళ ప్రయాణమండీ! | It is two nights and three days' journey, sir! |
| అంజయ్య : అయితే మీ ఊరు ఇక్కణ్ణించి చాలా దూరమన్నమాట! | So, your place is far from here! |
| రతిరామ్ : అవునండీ! దాదాపు వెయ్యి మైళ్ళు. సుమారు ఎనిమిది వందల ఎనభై మైళ్ళు రైలు ప్రయాణం. అక్కణ్ణించి నూట ఇరవై మైళ్ళు బస్సు ప్రయాణం. | Yes, sir! It's about thousand miles. The train journey is about eight hundred and eighty miles. After that, it is one hundred and twenty miles by bus. |
| అంజయ్య : మహాపాత్ర గారూ! మీ ఊరు ఒరిస్సాలో ఉంది కదూ! | Mr. Mahapatra! Your native place is in Orissa. Isn't it? |
| మహాపాత్ర : అవునండీ. | Yes, sir! |

| | |
|---|---|
| అంజయ్య : మీ ఊరికి ఇక్కణ్ణించి ఎంత దూరం? | What is the distance to your place from here? |
| మహాపాత్ర : నాలుగు వందల తొంభై ఒక్క మైళ్ళు. | Four hundred and ninetyone miles. |
| అంజయ్య : రెండు రోజుల ప్రయాణమా? | Is it two days' journey? |
| మహాపాత్ర : రెండు రోజులు అక్కర్లేదండీ! ఒక రాత్రీ ఒక పగలూ చాలు. హరీ! మీ ఊరికి ఇక్కణ్ణించి ఎంత దూరం? | We don't need two days, sir! It is only a night and a day. Hari! How far is your place from here? |
| హరి : సుమారు మూడు వందల కిలోమీటర్లు. రైల్‌స్టేషన్ నించి ఇంటికి ఒక కిలోమీటరు. | About three hundred kilometers, and one kilometer for my house from the railway station. |
| మహాపాత్ర : టిక్కెట్టు ఎంత? | What is the fare? |
| మూర్తి : సుమారు నూటయాభై రూపాయలు. | Roughly one hundred and fifty rupees. |
| రతిరామ్ : అంజయ్యగారూ! మీ ఊరికి ఎన్ని రోజుల ప్రయాణం? | Mr. Anjayya! How many days' journey to your place? |
| అంజయ్య : మా ఊరు ఇదే! | This itself is my home-town. |
| రతిరామ్ : అలాగా! అయితే, మీ ఇంటికి ఎంత దూరం? | I see! How far is your house? |
| అంజయ్య : ఎక్కణ్ణించండీ! | From where, sir? |
| రతిరామ్ : ఇక్కణ్ణించేనండీ! | From *here*. |

| | |
|---|---|
| అంజయ్య : చాలా దగ్గర. సుమారు ఒక ఫర్లాంగు. | It's very near. About a furlong. |
| సర్వర్ : ఇదుగోనండీ కాఫీ. పాపా, ఇవిగో నీకు పాలు. | Here is coffee, sir! Papa! This milk is for you. |
| మహాపాత్ర : రతిరామ్! కాఫీ ఎలా ఉంది? బాగున్నదా? | Ratiram! How is the coffee? Is it good? |
| రతిరామ్ : బాగా లేదు. చేదుగా ఉన్నది. ఏమమ్మా! పాలు బాగున్నాయా? | It's not good. It is bitter. Is the milk good, dear? |
| పాప : తియ్యగా లేవండీ! చప్పగా ఉన్నాయి. | It's not sweet, sir! It is insipid. |
| అంజయ్య : ఏమయ్యా! ఇది కాఫీనా? కషాయమా? | Hey, you! Is this coffee or decoction? |
| సర్వర్ : ఏదండీ? | Which one, sir? |
| అంజయ్య : ఇదేనయ్యా! ఇంత చేదుగా ఉందేం? పంచదార లేదా మీ హోటల్లో? | *This one!* Why is this so bitter? Don't you have sugar in your hotel? |
| నింగయ్య : నాకు బాగానే ఉంది. | It's all right for me. |
| అంజయ్య : నీకు చేదు కాఫీ అలవాటు. నీకు పంచదార అక్కర్లేదు. నాకు కావాలి. | It is your habit to have coffee without sugar. You may not need sugar. But I need it. |
| నింగయ్య : నాకు తీపి అలవాటు లేదు. | I am not accustomed to sweets. |

| | | |
|---|---|---|
| పాప | : నాకు కూడా కావాలి పంచదార. | I too need sugar. |
| అంజయ్య | : సరేనమ్మా! | All right, my dear |
| సర్వర్ | : ఇదుగోనండీ పంచదార. | Here is sugar, sir! |
| అంజయ్య | : అంత పంచదార అక్కర్లేదు. సగం చాలు. | I don't need that much sugar. Half of it is sufficient. |
| పాప | : నాకు కూడా అంత అక్కర్లేదు; సగం చాలు. | I too don't need that much. Half of it is fine. |
| రతిరామ్ | : నాకు సగం చాలదు. | Half of it is not enough for me. |
| అంజయ్య | : ఇప్పుడు బాగుంది. | Now it is good. |
| రతిరామ్ | : చాలా బాగుంది. | It's very good, indeed. . |



## DRILLS

### a. Repetition drill

ఈ కాఫి ఇంత చేదుగా ఉందేం?
నాకు చేదు కాఫీ అలవాటు;
పంచదార అక్కర్లేదు.
రవికి రెండేళ్ళు.
అతనికి బస్సులో టిక్కెట్టు అక్కర్లేదు.
ఈ మందు చేదుగా ఉన్నది; నాకొద్దు.
ఈ టీ బాగాలేదు; నాకొద్దు.
మీ ఊరికి టిక్కెట్టు ఎంత?
నా దగ్గర ఆరు పూలు ఉన్నాయి;
నీకు ఎన్ని కావాలి?
ఆరు అక్కర్లేదు; మూడు చాలు.
నీకు ఇంత కాఫీ కావాలా?
నాకు అంత కాఫీ అక్కర్లేదు; సగం చాలు.
నాకు అంత పంచదార అక్కర్లేదు;
ఇంత చాలు.
ఎంత చెట్టుకు అంత గాలి.
రవీ! కాఫీ బాగున్నదా?
బాగానే ఉందండీ!

ఈ కాఫీ నాకు చాలదు.
ఈ పాలు నాకు చాలవు.
ఇక్కణ్ణించి మీ ఇంటికి ఎంత దూరం?
మైసూరు నించి మా ఊరికి
రెండు రోజుల ప్రయాణం.
హైద్రాబాదు నించి మా ఊరు
ఆరు వందల అరవైనాలుగు మైళ్ళు.
ఇక్కణ్ణించి మీ ఊరు ఎంత దూరం?
ఇక్కణ్ణించి మీ ఊరికి ఎంత దూరం?
మా ఇంటికి ఇక్కణ్ణించి సుమారు
రెండు ఫర్లాంగులు.
ఆఫీసు నించి బస్‌స్టాండుకు దాదాపు
నాలుగు మైళ్ళు.
మా ఊరినించి అక్కడికి సుమారు
నూటయాభై కిలోమీటర్లు.
మా ఊరికి రెండు రోజుల ప్రయాణం.
మా ఇంటికి అరగంట ప్రయాణం.

### b. Build-up drill

ప్రయాణం
రోజుల ప్రయాణం
ఎన్ని రోజుల ప్రయాణం?
ఊరికి ఎన్ని రోజుల ప్రయాణం?
మీ ఊరికి ఎన్ని రోజుల ప్రయాణం?
అక్కణ్ణించి మీ ఊరికి ఎన్ని రోజుల
ప్రయాణం?

మైళ్ళు.
నాలుగు మైళ్ళు.
అరవైనాలుగు మైళ్ళు.
ఊరికి అరవైనాలుగు మైళ్ళు.
మా ఊరికి అరవైనాలుగు మైళ్ళు.
మైసూరు నించి మా ఊరికి
నూట అరవైనాలుగు మైళ్ళు.

## c. Expansion drill

**Model (i)**

మా ఊరు ఇక్కణ్ణించి దగ్గర.
మా ఊరు ఇక్కణ్ణించి చాలా దగ్గర.

1. మా ఇల్లు ఆఫీసు నించి దూరం
2. మీ ఇంటి నించి మా ఇల్లు దగ్గర.
3. మా ఊరు ఇక్కణ్ణించి దూరం.
4. ఇక్కణ్ణించి బస్టాండు దగ్గర.

**Model (ii)**

మా ఊరు ఇక్కణ్ణించి నూటనాలుగు మైళ్ళు.
(అ) మా ఊరు ఇక్కణ్ణించి దాదాపు నూటనాలుగు మైళ్ళు.
(ఆ) మా ఊరు ఇక్కణ్ణించి సుమారు నూటనాలుగు మైళ్ళు.

1. ఢిల్లీనించి మీ ఊరికి వెయ్యి మైళ్ళు.
2. మా ఊరు మైసూరు నించి తొమ్మిది వందల తొంభై మైళ్ళు.
3. మా ఊరికి ఇక్కణ్ణించి ఆరు రోజుల ప్రయాణం.

**Model (iii)**

ఈ కాఫీ వేడిగా ఉన్నదేం?
ఈ కాఫీ ఇంత వేడిగా ఉన్నదేం?

1. ఆ కాయితం ఎర్రగా ఉన్నదేం?
2. ఈ టీ చల్లగా ఉన్నదేం?
3. ఆ పూలు తెల్లగా ఉన్నాయేం?

**Model (iv)**

ఆ పూలు బాగున్నాయి.
ఆ పూలు చాలా బాగున్నాయి.

1. అది మంచి పుస్తకం.
2. ఈ టీ వేడిగా ఉన్నది.
3. ఆ పువ్వు ఎర్రగా ఉన్నది.

## d. Substitution drill

**Model (i)**

నాకు కాఫీ అలవాటు
టీ
నాకు టీ అలవాటు
బోర్నవీటా
పాలు
చేదుకాఫీ

**Model (ii)**

కాఫీ ఇంత వేడిగా ఉన్నదేం? (చేదు)
కాఫీ ఇంత చేదుగా ఉన్నదేం?
టీ ఇంత చల్లగా ఉన్నదేం? (వేడి)
పాలు ఇంత వేడిగా ఉన్నాయేం? (చల్ల)
నీళ్ళు ఇంత చల్లగా ఉన్నాయేం? (ఎర్ర)
పూలు ఇంత ఎర్రగా ఉన్నాయేం? (తెల్ల)

**Model (iii)**

మైసూరు నుంచి మా ఊరికి తొంభైఐదు మైళ్ళు.
గుంటూరు
గుంటూరు నుంచి మా ఊరికి తొంభైఐదు మైళ్ళు.
విజయవాడ
హైద్రాబాదు
బెంగుళూరు

**Model (iv)**

తిరుపతి నించి మా ఊరికి నూటయాభై మైళ్ళు.
వంద
తిరుపతి నించి మా ఊరికి వంద మైళ్ళు.
తొంభై
నాలుగు వందల నలభై
వెయ్యి

**Model (v)**

మైసూరు నించి మీ ఊరు నూట ఇరవై మైళ్ళు.
ముప్పైఐదు
మైసూరు నించి మీ ఊరు నూట ముప్పైఐదు మైళ్ళు.
తొంభైఆరు
ఎనభైతొమ్మిది
తొంభై
ఎనభై

**Model (vi)**

మా ఊరినించి మీ ఊరికి రెండు వందల తొంభైఆరు మైళ్ళు.
ఆరు
మా ఊరినించి మీ ఊరికి ఆరు వందల తొంభైఆరు మైళ్ళు.
నాలుగు
తొమ్మిది
ఏడు

**Model (vii)**

నాకు కాఫీ తీసుకురా!
రవి
రవికి కాఫీ తీసుకురా!
రమ
గిరి
సరళ

**Model (viii)**

నాకు కాఫీ తీసుకురా!
టీ
నాకు టీ తీసుకురా!
పాలు
కొత్త పుస్తకం
ఒక కలం

## e. Response drill

**Model (i)**

ఈ కాఫీ ఎలా ఉంది?
ఈ కాఫీ రవికి బాగాలేదు;
నాకు బాగానే ఉంది.

1. ఈ ఇల్లు ఎలా ఉంది?
2. ఈ పుస్తకం ఎలా ఉంది?
3. మా ఊరు ఎలా ఉంది?

**Model (ii)**

మీకు నా పుస్తకం కావాలా?
నా దగ్గర పుస్తకం ఉన్నది; మీ పుస్తకం నాకు అక్కర్లేదు.

1. మీకు నా కలం కావాలా?
2. రవికి నా గడియారం కావాలా?
3. మీకు నా మల్లెపూలు కావాలా?
4. సరళకు మన పుస్తకం కావాలా?

**Model (iii)**

మీకు బోర్నవీటా కావాలా? కాఫీ కావాలా?
నాకు బోర్నవీటా అక్కర్లేదు; కాఫీ చాలు.

1. మీకు పది రూపాయలు కావాలా?
ఐదు రూపాయలు కావాలా?
2. మీకు పాలు కావాలా?
మంచినీళ్ళు కావాలా?
3. మీకు కొత్త సంచీ కావాలా?
పాత సంచీ కావాలా?

**Model (iv)**

మీ ఊరు ఇక్కణ్ణించి ఎంత దూరం?
నాలుగు వందల ఎనభైఏడు.
మా ఊరు ఇక్కణ్ణించి నాలుగు వందల
ఎనభైఏడు మైళ్ళు.

1. ఆరు వందల తొంభైమూడు
2. నూట ఎనభైఆరు
3. వెయ్యి
4. తొంభైతొమ్మిది

**Model (v)**

మీ ఊరికి ఇక్కణ్ణించి ఆరు
రోజుల ప్రయాణమా? (మూడు)
ఆరు రోజులు అక్కర్లేదు; మూడు రోజులు చాలు.

1. మీ ఊరికి గుంటూరు నించి రెండు
రోజుల ప్రయాణమా?
(ఒక రాత్రి ఒక పగలు)

2. ఢిల్లీకి ఇక్కణ్ణించి మూడు రోజుల
ప్రయాణమా?
(మూడు పగళ్ళు రెండు రాత్రిళ్ళు)

3. మీ ఊరినించి మైసూరుకు నాలుగు
రోజుల ప్రయాణమా?
(మూడు రాత్రిళ్ళు నాలుగు పగళ్ళు)

**Model (vi)**

నీకు ఒక తెలుగు పుస్తకం కావాలా?
ఒక ఇంగ్లీషు పుస్తకం కావాలా?
నాకు ఒక తెలుగు పుస్తకం గాని ఒక
ఇంగ్లీషు పుస్తకం గాని చాలు.

1. నీకు ఉప్మా కావాలా? ఇడ్లీ కావాలా?
2. రవికి బొమ్మ కావాలా? కలం కావాలా?
3. మీకు రెండు రూపాయలు కావాలా?
ఈ పుస్తకం కావాలా?

## EXERCISES

**a.** Answer the following questions.

1. మీ ఊరికి ఇక్కణ్ణించి ఎన్ని రోజుల ప్రయాణం?
2. మీ ఊరు మైసూరు నించి ఎంత దూరం?
3. మైసూరు నించి బెంగుళూరుకు సుమారు ఎంత దూరం?
4. మీ స్కూలు నించి మీ ఇంటికి ఎంత దూరం?
5. మీ ఊరికి ఇక్కణ్ణించి టిక్కెట్టెంత?

**b.** Answer the following questions as shown in the model.

**Model (i)**

ఈ పుస్తకం ఎలా ఉంది?
ఈ పుస్తకం నాకు చాలా బాగుంది;
సరళకు బాగాలేదు.

1. మా ఇల్లు ఎలా ఉంది?
2. మైసూరు ఎలా ఉంది?
3. పెసరట్టు ఎలా ఉంది?

**Model (ii)**

ఈ పుస్తకం ఎలా ఉంది?
ఈ పుస్తకం బాగానే ఉంది; ఆ పుస్తకం
బాగాలేదు.

1. ఈ ఇల్లు ఎలా ఉంది?
2. ఈ గది ఎలా ఉంది?
3. ఈ ఊరు ఎలా ఉంది?

**Model (iii)**

| | |
|---|---|
| నీకు పది రూపాయలు కావాలా? (నాలుగు) | 1. నీకు కొత్త సంచీ కావాలా? (పాత) |
| నాకు పది రూపాయలు అక్కర్లేదు; | 2. రవికి రెండు కలాలు కావాలా? (ఒక) |
| నాలుగు రూపాయలు చాలు. | 3. రవికి ఇంత పంచదార కావాలా? (సగం) |

**c.** Give your responses to the following sentences as shown in the model.

**Model** ఆ పుస్తకం బాగున్నది.

*Responses*

| | |
|---|---|
| అ. ఆ పుస్తకం బాగానే ఉన్నది. | 1. మీ ఊరు బాగుంది. |
| ఆ. ఆ పుస్తకం బాగాలేదు. | 2. ఈ కాఫీ బాగుంది. |
| ఇ. ఆ పుస్తకం చాలా బాగున్నది. | 3. పెసరట్టు బాగుంది. |
| ఈ. ఆ పుస్తకం ఎలా ఉన్నది? | 4. ఈ కొత్త చొక్కా బాగుంది. |

**d.** Rewrite the following sentences using the cue words given in the parentheses.

1. ఈ మందు చేదుగా ఉంది. (ఎర్ర)
2. నీ చీరె ఆకుపచ్చగా ఉంది. (తెల్ల)
3. ఆ కాఫీ చల్లగా ఉంది. (చేదు)
4. ఆ గది చల్లగా ఉంది. (వేడి)

**e.** Fill up the blanks with చాలదు/చాలవు.

1. నాకు నాలుగు పుస్తకాలు ..............
2. సుగుణకు ఇంత టీ ................
3. మాకు ఆ ఇల్లు ..............
4. సుశీలకు మంచినీళ్ళు ..........

**f.** Fill up the blanks with the plural forms of the nouns given in the parentheses.

1. మా ఊరు ఇక్కణ్ణించి ఇరవై ........ (మైలు).
2. మా ఊళ్ళో నాలుగు ........ (స్కూలు) ఉన్నాయి.
3. మా ఊరికి .......... (రైలు) లేవు.
4. రెండు ............. (పగలు), రెండు .............. (రాత్రి) అంటే రెండు రోజులు.

**g.** Rewrite the following sentences using గాని as shown in the model.

**Model:** రవికి టీ కావాలా? కాఫీ కావాలా?
రవికి టీ గాని కాఫీ గాని కావాలా?

1. సుగుణకు టీ కావాలా? పాలు కావాలా?
2. మీ ఊరికి బస్సు ఉందా? రైలు ఉందా?
3. ఈ పుస్తకం రవికి కావాలా? రమకు కావాలా?

**h.** Combine the following.

ఇదుగో + అయ్యా! = ................
సరే + అండీ = .................
ఇక్కణ్ణించే + అండీ = ...............
ఏమో + అమ్మా = ................

**i.** Produce at least 5 sentences from the following table taking one cue from each column at a time.

| | | | | |
|---|---|---|---|---|
| మా | ఇల్లు<br>ఊరు<br>ఆఫీసు | ఇక్కణ్ణించి | చాలా | దూరం<br><br>దగ్గర |

**j.** Make at least 30 sentences from the following table taking one cue from each column at a time.

| | | | | | |
|---|---|---|---|---|---|
| మా<br>మీ | ఊరు<br>ఊరికి | మైసూరునుంచి<br>ఇక్కణ్ణించి | దాదాపు<br>సుమారు | ఆరువందలు<br>తొంభైఆరు<br>నూటఇరవై<br>వెయ్యి | కిలోమీటర్లు<br>మైళ్ళు |

**j.** Make at least 8 sentences from the following table.

| | | | | |
|---|---|---|---|---|
| రవికి<br>గోపికి<br>సరళకు<br>రమకు | ఒక | మంచి<br>కొత్త | గడియారం<br>కలం | తీసుకురా |

## VOCABULARY

| | |
|---|---|
| పంచదార | sugar |
| అక్కర్లేదు | not necessary |
| చాలవు | not sufficient (pl.) |
| -నుంచి/-నించి | from |
| రాత్రి | night |
| పగలు | day-time |
| దూరం | distance |
| దాదాపు | approximately, సుమారు |
| వెయ్యి | thousand |
| మైలు | a mile |
| సుమారు | approximately, దాదాపు |
| వంద | hundred |
| నూట- | hundred and ..... |
| చాలు | sufficient |
| కిలోమీటరు | a kilometer |
| టిక్కెట్టు | ticket |
| -గాని | or |
| ఫర్లాంగు | a furlong |
| చేదు | bitter |
| ఏమమ్మా | hey! (eql. fem. addressing) |
| తియ్యగా | sweetly (adv.) |
| చప్పగా | insipidly (adv.) |
| కషాయం | a medicated decoction which is bitter in taste |
| ఇంత | this much |
| -ఏం | why |
| బాగానే | good/all right (with emphasis) |
| అలవాటు | habit |
| తీపి | sweetness |
| గూడా | also (a variant of కూడా) |
| అంత | that much |
| సగం | half |
| చాలదు | not sufficient |

## GRAMMAR NOTES

**17.1.** అక్కర్లేదు *akkarlēdu* 'is/are not needed' is also a negative form of కావాలి *kāvāli* 'is/are needed; is/are wanted' (16.1.). ఒద్దు *oddu* 'is/are not wanted' is the other negative form (16.2.). అక్కర్లేదు *akkarlēdu* is also a defective verb.

| | |
|---|---|
| రవికి టీ కావాలి. *raviki ṭī kāvāli.* | 'Ravi needs/wants tea.' |
| రమకు టీ అక్కర్లేదు. *ramaku ṭī akkarlēdu.* | 'Rama does not need tea.' |
| సుమకు టీ ఒద్దు. *sumaku ṭī oddu.* | 'Suma does not want tea.' |

**17.1.1.** కావాలి *kāvāli* has two semantic aspects, viz., to *want* something' and 'to *need* something'. ఒద్దు *oddu* negates కావాలి *kāvāli* in the aspect of '*wanting* something', and అక్కర్లేదు *akkarlēdu* negates in the aspect of '*needing* something'.

కమలకు జ్వరం లేదు; ఆమెకు మందు అక్కర్లేదు.
*kamalaku jvaraM lēdu; āmeku maMdu akkarlēdu.*
'Kamala has no fever. She doesn't need/require any medicine.'

నాకు జ్వరం; మందు కావాలి. కాని చేదు మందు అక్కర్లేదు.
*nāku jvaraM; maMdu kāvāli. kāni cēdu maMdu akkarlēdu.*
'I have fever. I need medicine. But I don't want a bitter medicine.'

**17.2.** చాలు *cālu* 'is/are enough/sufficient' is another defective verb. All the conditions given for the other defective verbs in 16.1. hold good for చాలు *cālu* also.

నాకు ఈ కాఫీ చాలు. *nāku ī kāfī cālu.* 'This coffee is sufficient for me.'

**17.2.1.** చాలదు *cāladu* 'is not enough/sufficient' and చాలవు *cālavu* 'are not enough/sufficient' are the negative forms of చాలు *cālu* in singular number and plural number respectively. Both these negative forms denote neuter gender, and they cannot be used with reference to human nouns.

నాకు ఒక పెసరట్టు చాలదు. 'One *pesarattu* is not sufficient for me
'*nāku oka pesaraṭṭu cāladu.*'
నాకు వంద రూపాయలు చాలవు. 'Hundred Rupees are not sufficient for me'
'*nāku vaMda rūpayalu cālavu.*'

**17.3.** The Defective verbs కావాలి *kāvāli,* ఒద్దు *oddu,* అక్కర్లేదు *akkarlēdu,* and చాలు *cālu* do not show any gender and number distinction where as the negative forms of చాలు *cālu* show a gender-number distinction. చాలదు *cāladu* is neuter singular and చాలవు *cālavu* is neuter plural.

**17.4.** ఇంత *iMta* 'this much' and అంత *aMta* 'that much' are the demonstrative mass (non-count) pronouns/adjectives. The corresponding intterogative word is ఎంత *eMta* 'how much' (9.7.).

**17.5.** బాగా *bāgā* 'well/nicely/fine' is an adverb (15.8.) and it is a variant of బాగు- *bāgu-* (8.16.). బాగు- *bāgu-* is a bound form which is used only with

the affirmative forms of the existential verb (4.3.; 7.1.) as బాగుంది *bāguMdi* 'She/It is fine.', బాగున్నాడు *bāgunnāḍu* 'He is fine.' etc. (8.16.). బాగా *bāgā* is not a bound form and it can be used with any verb including the affirmative forms of the existential verb.

బాగా ఉంది. *bāgā uMdi.* 'It is fine.'
బాగా ఉన్నాడు. *bāgā unnāḍu.* 'He is fine.'
బాగా లేదు. *bāgā lēdu.* 'It is not good.'
బాగా చదువు. *bāgā caduvu.* 'Read well.'

**17.5.1.** In sentences like బాగానే ఉంది *bāgānē uMdi.* 'It is fine.' the emphatic marker -ఏ *-ē* (3.3.) is used with బాగా *bāgā*. (See 15.9.)

**17.6.** Notice the usage of the interrogative word ఎంత *eMta* 'how much' (9.7.) in the sentence టిక్కెట్టు* ఎంత? *ṭikkeṭṭu eMta?* 'What is the fare?', and ఎంత దూరం? *eMta dūraM?* 'What is the distance?'. Recall its use in sentences like ఖరీదు ఎంత? *kharīdu eMta?* 'What is the price?' and టైం ఎంత? *ṭaiM eMta?* 'What is the time?'. ఎంత *eMta* is used in a question to elicit a mass noun in answer. (*Here టిక్కెట్టు *ṭikkeṭṭu* means 'the price of the ticket', i.e., 'the fare'.)

**17.7.** -నించి/-నుంచి *-niMci/-nuMci* 'from' is the ablative case marker. In speech mostly -నించి *-niMci* is heard, and in writing mostly -నుంచి *-nuMci* is used. Some people use -నుండి *-nuṇḍi* also. The ablative case marker is added to the oblique base of a noun. (See 8.9.)

మైసూరు నించి మీ ఊరికి ఎంత దూరం? 'What is the distance from
*maisūru niMci mī ūriki eMta dūraM.'* Mysore to your Place?
మా ఊరినించి మైసూరుకు ఒక రోజు ప్రయాణం. 'It is one-day journey from
*mā ūriniMci maisūruku oka rōju prayāṇaM.* my place to Mysore.'

(*-కు/-కి *-ku/-ki* denotes destination. See 17.9.)

**17.8.** Notice the use of the dative case suffix in sentences like the following.

నాకు ఈ కాఫీ బాగాలేదు. 'This coffee is not fine (tasty) for me.'
*nāku ī kāfī bāgālēdu.*
రవికి టీ బాగుంది. 'The tea is tasty to Ravi.
*raviki ṭī bāguMdi.*
అతనికి కాఫీ అలవాటు. '(Drinking) Coffee is a habit for him.'
*ataniki kāfī alavāṭu.*

Here the function of the dative case suffix is to express 'possession' of feelings, habits, experiences, etc. (See 13.2.2.)

Also in the Caption of the cartoon ఎంత చెట్టుకు అంత గాలి *eMta ceṭṭuku aMta gāli* 'How much (big) the tree is that much is its wind' the function of the dative case suffix is 'possessive'. (See 17.21.)

**17.9.** The dative case suffix is also added to the noun denoting destination. (See 15.6.2.)

మైసూరు నించి మీ ఊరికి ఎంత దూరం? 'What is the distance from
*maisūru niMci mī ūriki eMta dūraM.* Mysore to your Place?

**17.9.1.** Notice the optional use of the dative case suffix in expressing distance.

ఇక్కణ్ణించి మీ ఊరికి/ఊరు ఎంత దూరం? 'What is the distance from
*ikkaṇṇiMci mī ūriki/ūru eMta dūraM.'* here to your place?

**17.10.** The function of the dative case suffix is *purposive* in the following sentences.

నాకు పాలు తీసుకురా. 'Bring milk for me.'
*nāku pālu tīsukurā.*
రవికి ఒక కలం తీసుకురా. 'Bring a pen for Ravi.'
*raviki oka kalaM tīsukurā.*

**17.11.** The plural form of రాత్రి *rātri* 'night' is రాత్రిళ్ళు *rātriḷḷu.*

**17.12.** The oblique base of ఊరు *ūru* 'village' is ఊరి *ūri.*

**17.13.** The oblique bases of ఇక్కడ *ikkaḍa* 'here', అక్కడ *akkaḍa* 'there' and ఎక్కడ *ekkaḍa* 'where' are ఇక్కడి *ikkaḍi,* అక్కడి *akkaḍi* and ఎక్కడి *ekkaḍi* respectively.

**17.14.** –ఏం *-ēM* when added to an assertive sentence means 'why'. This (–ఏం *-ēM*) is a bound form and it behaves like a suffix. As such, it cannot be written separately.

ఈ కాఫీ ఇంత చేదుగా ఉన్నదేం?(ఉన్నది + ఏం) 'Why is this coffee so bitter?'
*ī kāfī iMta cēdugā unnadēM (unnadi + ēM)*

**17.15.** ఏమమ్మా *ēmammā* is the feminine non-honorific address term. ఏమయ్యా *ēmayyā* (2.9.2.) is the masculine non-honorific address term and ఏమండీ *ēmaMḍī* (2.9.1.) is the epicene honorific address term. These address terms are used to draw the attention of the persons addressed.

**17.16.** –అయ్యా *-ayyā* is the masculine non-honorific address marker. Recall the feminine non-honorific address marker –అమ్మా *-ammā* (8.13.) and epicene honorific singular and plural address marker –అండీ *-aMḍī* (2.10.). These address markers are added to the sentence as a whole. They express the degree of respect or intimacy that the speaker wants to show with respect to the listener of the sentence. –అమ్మా *-ammā* is used to address female persons, and –అయ్యా *-ayyā* is used to address male persons. Both the forms (–అమ్మా *-ammā* and –అయ్యా *-ayyā*) express a sense of affection and intimacy where as –అండీ *-aMḍī* is used to address both male and female persons with respect in singular number and with or without respect in plural number. –అమ్మా *-ammā* and –అయ్యా *-ayyā*) are used to address very close and intimate persons. –అమ్మా *-ammā* is further used to address female children with affection.

నీ పేరేమిటమ్మా? *nī pērēmiṭammā?* 'What is your (fem.) name (dear*)?'
నీ పేరేమిటయ్యా? *nī pērēmiṭayyā?* 'What is your (masc.) name?'
మీ పేరేమిటండీ? *mī pērēmiṭaMḍī?* 'What is your name, sir/madam?'*?
(*This is to address female children with affection.)

**17.17.** When the address marker –అయ్యా *-ayyā* is added to words ending in long vowels except ఆ *ā* a glide న్ *n* is inserted between the word and the address marker.

ఇదే + అయ్యా = ఇదేనయ్యా *idē + ayyā = idēnayyā* '*This* is the one, Mr.!'

Recall the same *sandhi* process when the address markers –అమ్మా -*ammā* and –అండీ -*aMḍī* are added to a long vowel ending word (7.14. and 8.15.3.).

**17.18.** Formation of numerals upto 1000 is also introduced in this lesson. వంద *vaMda* means 'hundred' and వెయ్యి *veyyi* means 'thousand'

వంద పుస్తకాలు *vaMda pustakālu* 'hundred books'
వెయ్యి రూపాయలు *veyyi rūpāyalu* 'thousand rupees'

వంద *vaMda* freely varies with నూరు *nūru* (13.13.) when used in isolation, i.e., when not used in compound numeral like hundred and twenty, etc.

వంద/నూరు పుస్తకాలు *vaMda/nūru pustakālu* 'hundred books' .

**17.18.1.** For numerals from 101 to 199 నూట– *nūṭa-* 'hundred and .....' is prefixed to the numeral denoting 1 to 99.

నూట ఒకటి *nūṭa okaṭi* 101
నూట రెండు *nūṭa reMḍu* 102
నూట మూడు *nūṭa mūḍu* 103
నూట ఏడు *nūṭa ēḍu* 107
నూట పది *nūṭa padi* 110
నూట పదకొండు *nūṭa padakoMḍu* 111
నూట పన్నెండు *nūṭa panneMḍu* 112
నూట పదమూడు *nūṭa padamūḍu* 113
నూట పధ్నాలుగు *nūṭa padhnālugu* 114
నూట పంధొమ్మిది
*nūṭa paMdhommidi* 119

నూట ఇరవై *nūṭa iravai* 120
నూట ఇరవైఒకటి *nūṭa iravaiokaṭi* 121
నూట ముప్ఫై *nūṭa mupphai* 130
నూట ముప్ఫైరెండు
*nūṭa mupphaireMḍu* 132
నూట నలభై *nūṭa nalabhai* 140
నూట నలభైమూడు
*nūṭa nalabhaimūḍu* 143
నూట యాభై *nūṭa yābhai* 150
నూట యాభైనాలుగు
*nūṭa yābhainālugu* 154

నూట అరవై *nūṭa aravai* 160
నూట అరవైఐదు
*nūṭa aravaiaidu* 165
నూట డెబ్భై *nūṭa ḍebbhai* 170
నూట డెబ్భైఆరు
*nūṭa ḍebbhaiāru* 176
నూట ఎనభై *nūṭa enabhai* 180
నూట ఎనభైఏడు
*nūṭa enabhaiēḍu* 187
నూట తొంభై *nūṭa toMbhai* 190
నూట తొంభైఎనిమిది
*nūṭa toMbhaienimidi* 198
నూట తొంభైతొమ్మిది
*nūṭa toMbhaitommidi* 199

**17.18.2.** From 200 onwards వంద *vaMda* is used.

రెండు వందలు *reMḍu vaMdalu*
మూడు వందలు *mūḍu vaMdalu*
నాలుగు వందలు *nālugu vaMdalu*
ఐదు వందలు *aidu vaMdalu*
ఏడు వందలు *ēḍu vaMdalu*
తొమ్మిది వందలు *tommidi vaMdalu*

అ *a* is added to వందలు *vaMdalu* before adding the numerals denoting tens and units. The form thus formed (వందల *vaMdala*) means '.... hundreds and...'.

రెండు వందల మూడు *reMḍu vaMdala mūḍu* 203
రెండు వందల ముప్ఫై *reMḍu vaMdala mupphai* 230
రెండు వందల ముప్ఫైతొమ్మిది *reMḍu vaMdala mupphaitommidi* 239
మూడు వందల రెండు *mūḍu vaMdala reMḍu* 302
మూడు వందల ఇరవై *mūḍu vaMdala iravai* 320
నాలుగు వందల పది *nālugu vaMdala padi* 410
నాలుగు వందల యాభైఐదు *nālugu vaMdala yābhaiaidu* 455
ఐదు వందల తొమ్మిది *aidu vaMdala tommidi* 509
ఐదు వందల తొంభై *aidu vaMdala toMbhai* 590
ఆరు వందల ఇరవైఆరు *āru vaMdala iravaiāru* 626
ఏడు వందల ముప్ఫైనాలుగు *ēḍu vaMdala mupphainālugu* 734
ఏడు వందల డెబ్భై *ēḍu vaMdala ḍebbhai* 770
ఎనిమిది వందల నలభైరెండు *enimidi vaMdala nalabhaireMḍu* 842
తొమ్మిది వందల యాభై *tommidi vaMdala yābhai* 950
తొమ్మిది వందల తొంభైఐదు *tommidi vaMdala toMbhaiaidu* 995
తొమ్మిది వందల తొంభైతొమ్మిది *tommidi vaMdala toMbhaitommidi* 999
వెయ్యి *veyyi* 1000 (17.18,)

**17.19.** -గాని *-gāni* 'or' is added to all the phrases when there is a choice among them,

నాకు కాఫీ గాని టీ గాని చాలు. 'Coffee or tea is fine with me.'
*nāku kāfī gāni ṭī gāni cālu.*

**17.20.** Recall the *sandhi* process given in 5.8.2. which is as follows:

డి + న్ = ణ్ణ్ *ḍi + n = ṇṇ* ఒకడి + ని = ఒకణ్ణి *okaṇṇi*

The ణ్ణ్ *ḍi + n = ṇṇ* combination can also be written as డ్న్ *ḍn.*

ఒకడి + ని = ఒకణ్ణి/ఒకడ్ని '(I am) one.'
*okaṇṇi/okaḍni*
ఎక్కడి + నించి = ఎక్కణ్ణించి/ఎక్కడ్నించి 'from where'
*ekkaṇṇiMci/ekkaḍniMci*
అక్కడి + నించి = అక్కణ్ణించి/అక్కడ్నించి 'from there'
*akkaṇṇiMci/akkaḍniMci*
నేను మంచివాణ్ణి/మంచివాడ్ని 'I am a nice person.'
*nēnu maMci vāṇṇi/maMcivāḍni*

This variation is, however, only in writing. In speech it is always ణ్ణ్ *ṇṇ.*

**17.21.** Notice the usage ఎంత చెట్టుకు అంత గాలి *eMta ceṭṭuku aMta gāli* in the text of the cartoon in the lesson. This is a proverb in Telugu meaning literally that the wind blowing from a tree is relative to the size of the tree. But it is used to say that a person's expenditure is relative to his income. The cartoonist, however, uses the word గాలి *gāli* not in its metaphoric sense - i.e., *expenditure* but in its literal sense 'wind'.

The dative case suffix expresses 'possession' in this sentence.

| | | | | |
|---|---|---|---|---|
| ఎంత | చెట్టుకు | అంత | గాలి | Bigger the tree larger is |
| *eMta* | *ceṭṭuku* | *aMta* | *gāli* | (its capacity of blowing) |
| howmuch (big) | tree-dative | that much | wind | the wind.' |

**17.22.** గూడా *gūḍā* 'also' is a variant of కూడా *kūḍā* (lesson 2; 8.5.; 8.5.1.). గూడా *gūḍā* occurs mostly in speech and కూడా *kūḍā* in writing.